రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

-రూ.4,324 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
-ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్‌లు నారాయణరెడ్డి,కోయ శ్రీహర్ష

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్‌లు నారాయణరెడ్డి,కోయ శ్రీహర్ష

కొడంగల్,ఫిబ్రవరి 20ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించనున్నారు. నియోజ కవర్గంలో రూ.4324 కోట్లకు సంభందించిన అభివృద్ది పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందడంతో పాటు కాంగ్రేస్ పార్టీ అధికారం లోకి రావడం ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పగ్గాలు చేపట్టిన అనంతరం మొదటిసారి స్వంత నియోజ కవర్గంలో సీఎం పర్యటిస్తుండడంతో సీఎంకు స్వాగతం పలికేందుకు కాంగ్రేస్ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశారు.అభివృద్దిలో వెనుబడిన కొడంగల్ నియోజకవర్గానికి గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున అభివృద్ది పనులకు సీఎం నిధులు మంజూరీ చేయడంతో అభివృద్దిలో కొడంగల్ నియోజకవ ర్గం పరుగులు పెట్టనుంది.బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు నియోజకవర్గంలోని కోస్గీలో సీఎం అభివృద్ది పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించనున్నారు.ప్రధానంగా నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి 69జీఓ ద్వారా రూ.2వేల కోట్లకు పైగా నిధులు మంజూరీ చేయడంతో ఈ ప్రాంతం సాగునీరు అందే అవకాశాలు నెలకొన్నాయి.అంతేగాక నియోజకవర్గంలో మెడికల్,నర్సింగ్,ఫిజియోథెరఫి,ఇంజనీరింగ్,మహిళా డిగ్రీ కళాశాల,గురుకుల పాఠశాలలు,ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంజూరీ కావడంతో కొడంగల్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్‌లు నారాయణరెడ్డి,కోయ శ్రీహర్ష

కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గీ పట్టణ కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి బుధవారం పర్యటించనున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా వివిధ అభివృద్ది కార్యక్రమాలకు శంకుస్థాపనలు గావించనున్నారు.అదేవిధంగా మహిళా సమాఖ్య సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్ళను సందర్శించిన అనంతరం జిల్లా మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి సంభా షించనున్నారు.ముఖ్యమత్రి కార్యక్రమం సందర్భంగా వికారాబాద్,నారాయణపేట్ జిల్లాల కలెక్టర్‌లు సి.నారాయణరెడ్డి,కోయ శ్రీహర్ష,అదనపు కలెక్టర్‌లు రాహుల్‌శర్మ,అశోక్‌కుమార్,వివిధ శాఖలఅధికారు లు ఏర్పాట్లకు సంభందించి క్షే త్రస్థాయిలో మంగళవారం పరిశీలించారు.రాష్ట్ర ముఖ్యమంతి హెలి ప్యాడ్ నుంచి నేరుగా వివిధ అభివృద్ది కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు.అక్కడే మహిళా సంఘాల గ్రూపుల సభ్యులచే ఏర్పాటు చేసిన స్టాళ్ళను సందర్శిస్తారు.అనంతరం మహిళా సంఘాల సభ్యులచే ముఖాముఖిలో భాగంగా మాట్లాడనున్నారని కలెక్టర్ తెలిపారు.

ప్రాచీన వారసత్వ సంపదను భావి తరాలకు అందిద్దాం : ఎమ్మెల్యే సబితారెడ్డి

పురాతన మెట్లబావి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : ప్రాచీన వారసత్వ సంపదను భావి తరాలకు అందిద్దామని మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం కేంద్రం లోని సుమారు 90 లక్షల రూపాయలతో చేపడుతున్న అతిపురాతనమైన మెట్ల బావి(కోనేరు) పునరు ద్ధరణ పనులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మహేశ్వరం నియోజకవర్గంలో పురాతన ప్రాచీన కట్టడాలు కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అం దరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

పూడూరు,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధికి అహర్నిషలు కృషిచేస్తానని ఎమ్మెల్యే టి రాంమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పూడూరు మండలం పరిధిలోని కండ్లపల్లి,పూడూరు, మంచన్ పల్లి,గట్టుపల్లి,మాటుగూడ,బాకాపూర్ తదితర గ్రామాల్లో ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ క్రింద మంజూరీ అయిన నిధులతో అంతర్గత సిసిరోడ్డు నిర్మాణపు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ శాసనసభ ఎన్నికలముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు.ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు రవాణా సౌకర్యం కల్పించా మని,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద ప్రతి పేదవాడికి ఉచితవైద్యసేవలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు.త్వరలో రూ.5వందలకే గ్యాస్ కనెక్షన్ ఇచ్చేందుకు విధివిధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరా జ్,మండల పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి,జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు పి రఘునాథ్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శులు పెంటయ్య,శ్రీనివాస్,శ్రీనివాస్‌రెడ్డి,వెంకటేశ్వరరెడ్డి, కిష్టయ్యమాజీ సర్పంచ్ జుబ్బు రాము లు,నాయకులు,అజీంపటేల్,వీరేష్,బాలమణి పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్‌లకు రిస్క్

డివిజన్ కార్యాలయాల కోసం వేచి చూస్తున్న ఆమనగల్లు

- వాహనాల నమోదుకు 60కిలోమీటర్ దూరం షాద్‌నగర్‌లో
- ఇళ్ళ స్థలాలకు 65 కిలోమీటర్ దూరం మహేశ్వరంలో
- వ్యయ ప్రయాసాలకు గురౌతున్న వినియోగదారులు
- ఆమనగల్లులో ఏర్పాటు చేస్తే ఆమనగల్లు, తలకొండపల్లి,కడ్తాల, మాడ్గుల మండలాలకు సౌకర్యవంతం
- పట్టించుకోవాలని పాలకులకు వినతి

ఆమనగల్లు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:

రవాణాశాఖ, సబ్ రిజిస్టార్ సేవలు అందుబాటులో లేక వినియోగ దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు శాఖల సేవలు పొందాలంటే దాదాపు 60 కిలో మీటర్ల దూర ప్రాంతాలపై ఆధార పడవలసి వస్తున్నది. దీంతో వ్యయ ప్రయాసాలతోపాటు విలువైన సమయాన్ని కోల్పోవలసి వస్తున్నది. ఆమనగల్లు, కడ్తాల, తలకొం డపల్లి మండలాల ప్రజలు రవాణాశాఖ సేవలు పొందాలంటే 60కిలో మీటర్ల దూరంలో ఉన్న షాద్‌నగర్ పట్టణంలోని ఎంవీఐ కార్యాలయంకు వెళ్ళవలసి వస్తున్నది. మాడ్గుల మండల ప్రజలు హైదరాబాద్ నగరంలోని మన్నెగూడ ప్రాంతంపై ఆధారపడవలసి వస్తుంది. జిల్లాల పునర్విభజన తరువాతో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలను కల్వకుర్తి ఎంవీఐ కార్యాల యం నుండి షాద్‌నగర్ ఎంవీఐ కార్యాలయాలకు కేటాయించడం జరిగింది. దీంతో ప్రజలు దాదాపు 60కిలో మీటర్లు ప్రయాణం చేసి రవాణాశాఖ సేవలను పొందవలసి వస్తుంది. కొత్త లైసెన్సుల జారీ, నూతన వాహనాల నమోదు, రెన్యూవల్, వాహనాల క్రయ విక్రయాలు, పేరుమార్పు, వాహనాల నెంబర్లు, రుసుముల చెల్లింపులు వంటి వాటిని పొందడానికి ఎంవీఐ (మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్) కార్యాలయంపై ఆధారపడవలసి ఉంటుంది. అయితే ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల, మాడ్గుల మండలాలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నప్పుడు నియోజకవర్గ కేంద్రం కల్వకుర్తిలో రవాణాశాఖ సేవలు పొందేవారు. కానీ జిల్లాల పునర్వ భజన తరువాత నాల్గు మండలాలు రంగారెడ్డి జిల్లాలో విలీనమ య్యాయి. దీంతో ఇతర శాఖల లాగే రవాణాశాఖ సేవలు 60కిలో మీటర్ల దూరంలోని షాద్‌నగర్ ఎంవీఐ కార్యాలయ పరిధిలోకి తీసుకువచ్చారు. దీంతో 60 కిలో మీటర్ల దూరంలో ఉన్న షాద్‌న గర్ ఎంవీఐ కార్యాలయ సేవలు ఆర్థిక భారంగా మారాయి. మారు మూల గ్రామాల వినియోగదారులకు ఇవి మరింత భారంగా తయారయ్యాయి. కడ్తాల మండలం చరికొండ గ్రామ ప్రజలు షాద్ నగర్ వెళ్ళాలంటే దాదాపు 75 కిలో మీటర్లు ప్రయాణం చేయ వలసి ఉంటుంది. ఎంవీఐ సేవలు పొందేందుకు వ్యయప్రయాసా లకు ఓర్చి వెళ్ళినా కూడా షాద్‌నగర్ ఎంవీఐ కార్యాలయం వద్ద రద్దీతో పడిగాపులు కాయవలసి వస్తుంది. కాగా షాద్‌నగర్ ఎంవీఐ కార్యాలయంలో ఈనాల్గు మండలాలను చేర్చడంతో కార్యాలయ పరిధిలోని మండలాల సంఖ్య పెరిగి నిత్యం రద్దీతో కనిపిస్తుంది. ఈప్రాంతం వారు ఉదయం వెళితే తిరిగి సాయంత్రం, రాత్రి ఇంటికి చేరుకునే పరిస్థితి నెలకొంటుందని కొంతమంది వాపోతు న్నారు. ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే దారిపొడవు ఖర్చులు పెరిగి పోయి ఆర్థిక భారంగా మారిందని వాపోతున్నారు. కొన్ని సంధర్భాల్లో అధికారి అనివార్య కారణాలతో రాలేకపోతే బిక్కమొఖం వేసుకుని వెనక్కి వచ్చి మరో రోజు అక్కడికి కేటాయించవలసి వస్తుంది. గతంలో 20-30కిలో మీటర్ల లోపు ఉన్న కల్వకుర్తి కార్యాలయ సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడు ఎటువంటి ఇబ్బందులు పడకుండా సునాయాసంగా కార్యాన్ని పూర్తి చేసుకునేవారు. ఎంవీఐ కార్యాల య సేవలంటేనే ప్రస్తుతం ప్రజలు కాస్త నిరుత్సాహానికి గురౌతు న్నారని ప్రచారం జరుగుతుంది. కాగా ఎంవీఐ కార్యాలయ సేవలు వారానికి రెండు రోజులు ఆమనగల్లు మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తే నాలుగు మండలాల ప్రజలు కాస్త ఉపసమనం పొందవచ్చని పలువురులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

-స్థలాల రిజిస్ట్రేషన్‌లకూ తిప్పలే....

జిల్లాల పునర్విభజన తరువాత ఆమనగల్లు, మాడ్గుల, తలకొం డపల్లి, కడ్తాల మండలాల ప్రజలు సబ్ రిజిస్ట్రేషన్ సేవలకు తిప్ప లు పడవలసి వస్తుంది. చెంతలో ఉన్న కల్వకుర్తి సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయ సేవలు దూర ప్రాంతమైన మహేశ్వరం సబ్‌రిజిస్టార్ కార్యాలయంకు బదిలి కావడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బం దులకు గురౌతున్నారు. ఇంటి స్థలాలు, భవనాల క్రయవిక్రయాల నమోదుకు (రిజిస్ట్రేషన్) మహేశ్వరం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాల యంను ఆశ్రయించవలసి రావడంతో వినియోగదారులు వ్యయ ప్రయాసాలకు లోనౌతున్నారు. ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల మండలాల వినియోగదారులకు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం దాదాపు 65 కిలోమీటర్ దూరం కావడంతో సమస్యను తెచ్చిపెడ తుందని ప్రజల వాదన. రిజిస్ట్రేషన్ సేవలు పొందేందుకు ముఖ్యం గా మహిళలు, వృద్దులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. సూదూరం వెళ్ళవలసి రావడంతో ఆరోజంతా పనికి ఎగనామం పెట్టవలసిందేనని భావన నెలకొన్నది. చిన్నపాటి పనికి కూడా రోజంతా వెచ్చించవలసి వస్తుందంటున్నారు. తిరిగి గమ్యం చేరుకో వాలంటే పొద్దు పోయే సమయం కావలసిందేనని అంటున్నారు. అలాగే విక్రయదారుల వద్ద డబ్బు ఉండే అవకాశాలు ఉండడంతో వారు మరింత భయంధోళనలకు గురౌతున్నట్లు ప్రచారంలో ఉంది. నాల్గు మండలాల ప్రజలు మహేశ్వరం చేరుకోవాలంటే గంటన్నరకు పైగా ప్రయాణం, ప్రత్యేక వాహనం ఉండాల్సిందేనని విచారం వ్యక్తం చేస్తున్నారు.

-ఆమనగల్లులో డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి....

నాల్గు మండలాలకు ముఖ్య కేంద్రంగా ఉన్న ఆమనగల్లు మండల కేంద్రంలో డివిజన్ కార్యాలయ ఆవశ్యకత ఎంతైన ఉందని పలువు రులు అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గానికి రెండవ డివిజన్ కేంద్రంగా ఆమనగల్లు పేరుగాంచింది. ప్రస్తుతం నియోజ కవర్గంలోని 7 మండలాల్లో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలు ఆమనగల్లు పూర్వ సమితి పరిధిలోకి వస్తాయి. నాల్గు మండలాల ప్రజలు పూర్తిగా ఏదో ఒక కార్యం మీద ఆమ నగల్లుకు వచ్చిపోతుంటాయి. దీంతో ఆమనగల్లు మండలంలో డివిజన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే కార్యసిద్దిని సులభంగా చేసుకో వచ్చని, ఇది నాలుగు మండలాలకు ప్రయోజనకరంగా ఉంటాయి. డివిజన్ కార్యాలయాల సేవలు పొందేందుకు వారు వ్యయ ప్రయా సాలకు గురికాకుండా సౌకర్యవంతంతో సేవలు పొందవచ్చని మె జార్టీ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రిజిస్ట్రేషన్‌ల రిస్క్ సమ స్యకు చెక్ పడాలంటే పాలకులు పట్టించుకుని ఆమనగల్లులో డివి జన్ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



జాబోయ్ ఎండలు

-నెలరోజులు ముందే వేసవికాలం
-వేడికి వెలవెలపోతున్న జనాలు
-రాష్ట్రంలో విపరీతంగా పెరిగిన ఉష్ణోగ్రతలు

ఆదిభపట్ల ఫిబ్రవరి19,ప్రభాతవార్త :

ఫిబ్రవరి నెల ఇంకా ముగియనే లేదు అప్పుడే బానుడి ప్రతాపం కనిపిస్తుంది.గడిచిన రెండు మూడు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల వరకు నమోదు అవుతున్నాయి.ఒక్కసారిగా మారి న వాతావరణంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా రు.అయితే ఈ సంవత్సరం వర్షాలు కూడా సరిగ్గా కురవకపోవడంతో వేసవి కాలం ముందే రానున్న ట్లు వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నారు.గత ఏడా ది కంటే కూడా ఈ ఏడాది ఎండలు ఎక్కువగా ఉండబోతున్నాయని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు.అంతేకాక ముందస్తుగా తగిన ఏర్పా టు చేసుకోవాలంటూ కొన్ని హెచ్చరికలు కూడా వారు జారీ చేశారు.ఏడాది ఎండలు బాబోయ్ అని అనేలా ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. చలికాలం కూడా చాలా వేడిగా గడుస్తుంది. చలికా లం పూర్తి కావడానికి ఇంకా నెలరోజుల సమయం ఉన్నప్పటికి వాతావరణం మాత్రం చాలా వేడిగా మారుతుంది.గత సంవత్సరంతో పోలిస్తే చలికా లంలో ఎండ తీవ్రత ఈ ఏడాది ఎక్కువగా ఉంద ని అధికారులు అంటున్నారు.ఈ మార్చి మొదటి వారం నుండి వేసవికాలం మొదలవుతుందని గతంలో కంటే ఎండల ప్రభావం ఈ వేసవి ఎక్కు వగా ఉంటుందని నిపుణులు తెలిపారు.ప్రతి సంవ త్సరం మార్చి నెల రెండో వారం నుండి ఎండల ప్రభావం ఉండడం సాధారణం కానీ ఏడాది ఫిబ్రవరి రెండో వారం నుండి సమ్మర్ ఎఫెక్ట్ జనాలకు ప్రభావితం చేస్తుంది.

ముందస్తు హెచ్చరికలు చేస్తున్న నిపుణులు

ఈ ఏడా నెల ముందు నుండే ఎండల సుర్రుమన డానికి రెడీ అవుతున్నాయని దానికి తగిన జాగ్ర త్తలు తీసుకోకపోతే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.దీనంతటికి కారణం వాతావ రణంలో ఏర్పడిన ఎల్ నినో ఎఫెక్ట్ అని అంటు న్నారు.నిపుణులు దీనివల్ల భూతాపం ఎప్పటికప్పు డు పెరుగుతుందని అంటున్నారు.అయితే ఈ వేసవిలో వేడి వడగాల్పుల ప్రభావం కూడా ఎక్కు వగానే ఉంటుందని వీటివల్ల కొన్న సార్లు ప్రమా దం జరిగే అవకాశం ఉన్నట్లు నిపుణులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. చిన్న పిల్లలను మరియు వృద్ధులను ఎక్కువగా బయట కి రాకుండా చూసుకోవాలని బయటకు వచ్చిన ప్రతిసారి అందుబాటులో నీళ్లు ఇంకా గొడుగు ఉండాలని జాగ్రత్తలు తెలిపారు.అంతేకాకుండా ఎక్కువ మోతాదులో నీళ్లు తీసుకోవాలని ఈ సం దర్భంగా వాతావరణ శాఖ వారు తెలిపారు.

మహిళలకు అవసరమైన పరీక్షలు తప్పనిసరిగా చేయాలి

- డీప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి

వైద్య పరీక్షలకు వచ్చిన మహిళలతో మాట్లాడుతున్న డీప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ విజయలక్ష్మి.

షాద్‌నగర్, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త) :

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చే మహిళలకు అవసరమైన పరీక్షలు తప్పనిసరిగా చేయాలని షాద్‌నగర్ డివిజన్ డీప్యూ టీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి వైద్య సిబ్బందికి సూచించా రు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా ప్రోగ్రాంలో భాగంగా షాద్‌నగర్ డివిజన్ డీప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చించోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను, వైద్య సిబ్బంది పని తీరును పరిశీలించారు. అనంతరం వైద్యం చేయించుకోవడానికి వచ్చిన మహిళల తో మాట్లాడిఆరోగ్య మహిళా ప్రోగ్రాంలో సేవలు ఏవిధంగా అందుతున్నా యని వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి మంగళవారం కేవలం మహిళ లకు మాత్రమే పరీక్షలు నిర్వహిస్తారని ఈ సదుపాయాన్ని అందరూ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. అదేవిధంగా వై ద్యాధికారిని డాక్టర్ స్రవంతితో మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చిన మహిళలకు అవసరమైన పరీక్షలు తప్పనిసరిగా చేయాలని, పేషెంట్లను సమనంతో, ఓరునపతో అందరినీ పరీక్షించాలని చెప్పారు. ఎవరికైతే పరీక్షలు అవసరమో వారి యొక్క రక్త నమూనాలను సేకరించి కొండాపూర్ ఆసుపత్రికి పరీక్షల నిమిత్తం పంపాలని సూచించారు. ప్రతి వారం మహిళా ఆరోగ్య కార్యక్రమంలో 60మంది మహిళల కంటే ఎక్కు వనే పరీక్షించాలని వైద్యులకు సూచించారు. వైద్యాధికారిని స్రవంతి మా ట్లాడుతూ.. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మొత్తం 62 మందికి పరీక్ష లు నిర్వహించి 16 మందికి రక్తం నమూనాలను సేకరించి కొండాపూర్ ఆసుప్రతికి పంపిస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యా ధికారిని స్రవంతి, హెల్త్ ఎడ్యూకేటర్ జె.శ్రీనివాసులు, హెల్త్ సూపర్‌వై జర్ శ్రీరమ, పార్మసిస్టు ఉదయ్‌కుమార్, స్టాఫ్ నర్స్ సువర్ణ, ల్యాబ్ టెక్నిషియన్ రాజు, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు గృహజ్యోతికి నమోదు చేసుకోవాలి : ఏఈ

ఫుటేకేసర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: గృహజ్యోతి పథకానికి సంబం ధించి 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగంకు ధరఖాస్తు చేసుకున్న వినియోగదారులు ధృవపత్రాలను నమోదు చేసుకోవాలని ఫుటేకేసర్ విద్యుత్ ఏఇ సతీష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలన కార్య క్రమంలో గృహజ్యోతి పథకానికి ధరఖాస్తు చేసుకున్న వారు ఇంకా ఎవరై నా అనుసంధాన నమోదు ప్రక్రియ చేసుకోకపోతే ఫుటేకేసర్ విద్యుత్ ఉపకేంద్రంలో తమ రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, విద్యుత్‌బిల్లు, ప్రజాపాలన ధరఖాస్తు రశీదు తీసుకువచ్చి నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. తమ గ్రామాలు, కాలనీలకు వచ్చే విద్యుత్ సిబ్బంది వద్ద కూడా నమోదు చేసుకొని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఇ సతీష్‌కుమార్ సూచించారు.

మరో రాముడు నరేంద్ర మోడీ..

-వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఆశీర్వదించాలి
-బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

బీజేపీ విజయ సంకల్ప యాత్రలో మాట్లాడుతున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

వికారాబాద్,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

భవ్యమైన రామ మందిరం నిర్మించిన మరో రాముడు ప్రధానీ నరేంద్ర మోదీ అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ బండి సంజయ్ అన్నారు. మంగళవారం బీజేపీ విజయ సంకల్ప బస్సు యాత్ర వికారాబాద్‌కు చేరుకుంది. ఇందులో భాగంగా బీజేఆర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రామ మందిర నిర్మాణం కోసం ఎంతో మంది కర సేవకులు ప్రాణాలు కోల్పోయారని, వారి త్యాగం వృధా కావద్దని ప్రధాని నరేంద్ర మోదీ దివ్యమైన రామ మందిరం నిర్మించారని తెలిపారు. దేశాభివృద్ధి కోసం మోదీ అహర్నిషలు కృషి చేస్తున్నారని, పేదల కోసం అనేక పథకాలు ప్రవేశ పెడితే, వాటిని కేసీఆర్ పేరు మీద అమలు చేయడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభు త్వం ప్రవేశ పెడుతున్న పథకాలు, ప్రజలు వినియోగించుకుంటున్న పథకాలు మోదీ ప్రభుత్వం ఇస్తుందని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు సూచించా రు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అఖండ మెజార్టీతో గెలుపొందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఖజానా ను ఖాళీ చేసి కాళేశ్వరంలో గుమ్మరించిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రాజెక్టుల కమీషన్ డబ్బులు కేసీఆర్ కుటుం బానికే చేరాయని ఆరోపించారు. మేడిగడ్డ వద్ద బ్యారేజీ కుంగి పోలేదు.. దస్కిపోయిందంటూ చమత్కరించారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఇస్తామంటా రు..సరిగ్గా భాష మాట్లాడటమే రాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, బీజేపీ మహిళా నాయకురాలు రాణి రుద్రమ, బీజేపీ నాయకులు శివరాజ్, పాండుగౌడ్, విజయభాస్కర్‌రెడ్డి, కె.పి.రాజు తది తరులు పాల్గొన్నారు.

అభ్యుదయవాది బసవేశ్వరుడు

-స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

ధారూర్,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:

సమాజంలో కుల వ్యవస్థ, వర్ణ భేదాలు,లింగ వివక్షతు వ్యతిరేకించిన అభ్యు దయ వాది బసవేశ్వరుడు అని తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.మంగళవారం నాడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట ఏర్పాటు చేసిన వీరభద్రేశ్వర ఆలయం ముఖద్వారం నీ ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలు కులమతాల అతీ తంగా ఏకం చేశారన్నారు. బోధనలోని సమదృష్టితో ఎందరినో ఆకర్షించి వీరశైవ మతానికి పట్టం కట్టిన బసవేశ్వరుడి ఖ్యాతి కర్ణాటక ఎల్లలు దాటి తెలుగు రాష్ట్రాల్లో వ్యాప్తి చెందిందన్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు.కోట్‌పల్లి ప్రాజెక్టు 140, కోట్లతో అభివృద్ధి చేస్తారని,యువతకు ఉపాధి కల్పిస్తారని తెలిపారు.పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తానని, ఐదు సంవత్సరాలు అయి నా కూడా ఆలస్యంగా జరిగాయని, త్వరలో పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.ముఖ ద్వారంను ఏర్పాటు చేసిన వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ వీపి పాటిల్, పీఠాధిపతులు, మండల కాంగ్రెస్ పా

ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,

ర్టీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి,జాతీయ యూత్ ప్రధాన కార్యదర్శి సంతో ష్, బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, వికారాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ చైర్మన్ హ ఎమంత్ రెడ్డి, బాబా ఖాన్, అలా కమిటీ సభ్యులు అమరేశ్వర పటేల్ శెట్టి శివానందం, సంపూర్ణానంద మాజీ సర్పంచ్ చంద్ర మౌళి చెక్క వీరన్న తదితరు పాల్గొన్నారు.

శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

శామీర్‌పేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం ప్రత్యేక పూజ లు, అన్నదాన కార్యక్రమం జరిగింది. శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగ భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు. మేడ్చల్ మండలం మునీరాబాద్ గ్రామానికి చెందిన, తూంకుంట విద్యుత్ లైన్‌మెన్ కైరంకొండ నాగేంద్రబాబు,శివరంజని దంపతులు, వారి కటుంబ సభ్యులు లక్ష్మికాంత్, చందనాక్షరిలు అన్నదానం చేశారు. దీనిలో శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగానికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం

నేరేడ్‌మెట్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీ సుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడ్‌మెట్ పోలీసుస్టేషన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్‌గూడ ప్రాంతానికి చెందిన కార్తిక్ (21), భార్య సుస్మితతో కలసి జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 16వ తేదీనా ఉదయం ఉద్యోగానికి వెళ్ళిన కార్తిక్ సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన భార్య సుస్మిత తెలిసిన, బంధువుల ఇళ్ళలో వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

బోర్ నీటిపై పన్నులు విధించకూడదు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: బోర్ నీటికి పన్ను విధించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని 5వ వార్డుకు చెందిన సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్త మంగళవారం సికిఁ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నివాసం ఉంటున్న ప్రజలకు బోర్ నీటికి మీటర్లు పెట్టి పన్నులు వసూల్ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కరసేవలకు శివాజీ పురస్కారాలు



కరసేవకులకు ఛత్రపతి శివాజీ పురస్కారాలు ప్రదానం చేస్తున్న ప్రతినిధులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:భాగ్యనగర్ ఛత్రపతి శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో నాడు అయోధ్య కరసేవలో పాల్గొన్న వారికి మంగళవారం నాడిక్కడ శివాజీ సేవా పురస్కారాల మహోత్సవం జరిగింది. కరసేవకుడు, రామభక్తుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, చింతల పుష్పలత దంపతులను శివాజీ ఫౌండేషన్ ప్రతినిధులు టి.కృష్ణమూర్తి, కొలను శంకర్‌రెడ్డి లు శాలువలతో సత్కరించి, జ్ఞాపికలను అంద జేశారు. ఈ సందర్భంగా చింతల శ్రీనివాస్‌ముదిరాజ్ మాట్లాడు తూ 1989 నుంచి జరిగిన రామజన్మభూమికి సంబంధించిన అన్ని ఉద్యమాలలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. వేలాది మంది కరసేవకుల త్యాగాలు, లక్షలాది మంది రామభక్తుల పోరాటం తరువాత అయిదు శతాబ్దాల కల ప్రధాని నరేం ద్రమోదీ వల్ల రామమందిరం నిర్మాణం సాకారం అయ్యిందన్నారు. రామమందిరం నిర్మాణంలో కరసేవకుల్లో తాను కూడా ఒక భాగస్వామిని కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు.

జిహెచ్ఎంసి సర్కిల్ 14 డిఎంసిగా విద్యాధర్

బేగంబజార్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: మహానగర పాలక సంస్థ సర్కిల్ 14 డిప్యూటి మున్సిపల్ కమీషనర్‌గా విద్యాధర్ భాద్యతలు చేపట్టారు.ఇక్కడ డిఎంసిగా కొనసాగిన బాలయ్య స్థానంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటి నుంచి వచ్చిన విద్యాధర్ గోషామహల్ నియోజకవర్గం మహానగర పాలక సంస్థ సర్కిల్ 14,డిప్యూటి కమీషనర్‌గా పదవి భాద్యతలు చేపట్టారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అంతేకాకుండా కొత్త ఓటర్ల జాబితాను ప్రకటిస్తామన్నారు.గోషామహల్ నియోజకవ ర్గంలోని వ్యాపారులు,గృహ వినియోగదారులు కూడా మార్చి 31లోపు ప్రాపర్టీ ట్యాక్‌ను చెల్లించాలన్నారు.

బాధితురాలికి సెల్‌ఫోన్ అందజేసిన సిఐ

బేగంబజార్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్లు పొగొట్టుకున్న బాధితులకు పోలీసులు సెల్‌ఫోన్లు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ కె.ముత్తు కథనం ప్రకారం.. స్టేషన్ పరిధిలోని ముగ్గురు బాధితులు తమ సెల్‌ఫోన్లు పొగొట్టుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.సెల్‌ఫోన్ సిఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితుల సెల్‌ఫోన్లు కనుకొని మంగళవారం సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో బాధితులు శ్రావణి, మౌనికలకు చెందిన సెల్‌ఫోన్లు ఇన్‌స్పెక్టర్ కె.ముత్తు సమక్షంలో ఎస్ఐ నరేష్,పోలీసు సిబ్బంది అందచేశారు. తమ సెల్‌ఫోన్లు ఇప్పించినందుకు బాధితులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చార్మినార్ నూతన ఎసిపిగా ఎస్. సుదర్శన్

చార్మినార్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :చార్మినార్ కొత్త ఎసిపిగా ఎస్.సుదర్శన్ నియమితుల య్యారు.ఇక 7ద ఎసిపిగా పని చేసిన రుద్ర భాస 7ర్ ఇంటిలిజెన్స్‌కు బదిలీ అయ్యారు.చార్మినార్ ఎసిపిగా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ మాట్లాడుతూ అందరి సహకారంతో పాత బస్తీలో శాంతి భద్రతలు పరిరక్షణ కోసం తన శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.పాతబస్తీలోని కాలాఫత్తర్,కామాటిపుర, చైతన్యపురితో పాటు పలు పోలీస్ స్టేషన్లలో సుదర్శన్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు. సిటి సెక్యూరిటీ వింగ్‌లో ఎసిపిగా విధులు నిర్వహి స్తున్న సుదర్శన్ చార్మినార్ ఎసిపిగా బదిలీపై వచ్చారు.

దేశానికి నరేంద్రమోడీ అవసరం ఎంతైనా ఉంది

ఈటెల రాజేందర్

విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఈటెల రాజేందర్

మూసాపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : గత రెండు రోజులుగా వివేకానంద డిగ్రీ కాలేజీలో జరుగుతున్న కల్చరల్ ఫెస్టివల్ విద్యార్థులలో పెద్ద ఎత్తున ఆనందాన్ని కలిగించింది. వారిలో ఉన్న సృజనాత్మకతను బయటకు తీసింది. సుమారు 30 డిగ్రీ కాలేజీల విద్యార్థులు పాల్గొన్న ఈ ఫెస్ట్‌లో ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని పారంభోత్స వం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నరేంద్రమోడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభు త్వంలో ఉన్న పారదర్శకత దేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి గా నిలబెట్టే సత్తా ఉన్న ఏకైక నాయకుడు నరేం ద్రమోడీ అని, కరోనా సమయంలో ఈ దేశాన్ని ప్రపంచ దేశాల్ని కాపాడింది ఈ దేశంలో సైంటి స్టులని వారందరికీ మంచి ఉత్సాహాన్ని ఇచ్చి వ్యాక్సి న్ కనుగొనడంలో భాతర ప్రభుత్వం యొక్క కృషిని ప్రోత్సాహాన్ని మరువలేమని అన్నారు. ఏసీపి శ్రీనివాసరావు మాట్లాడుతూ వివేకానంద డిగ్రీ కాలేజ్ ఎన్‌సిసి విద్యార్థులు సమాజానికి బాగా సేవ చేస్తున్నారని పూర్తి సమయం వెచ్చించి ప్రభుత్వానికి సహకరించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కొలదాల నరేష్, డైరెక్టర్ కెవి లావణ్య, ఆర్గనైజేషన్ డీన్ మౌనిక, ప్రిన్సిపల్ బి.ఎన్.రాజేష్, సంఘమిత్ర డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ మీరావలి, వనిత డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ప్రిన్సిపల్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కూలిన ప్రవాలీగోడకు మరమ్మత్తులు చేపట్టాలి

ఎమ్మెల్యే ముఠాగోపాల్

దీన్‌దయాళ్‌నగర్‌లో కూలిన ప్రవాలీగోడ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: అడిక్‌మెట్ డివి జన్‌లోని దీన్‌దయాళ్ నగర్‌లో కూలిన ప్రవారీగోడ కు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం ప్రవారీగోడ కూలిన ప్రదే శాన్ని బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, రాష్ట్ర నాయ కులు మహ్మద్ జహంగీర్‌లతో కలిసి పరిశీలించారు. స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించే ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు అస్లామ్, ఖదీర్ మహ్మద్, జహంగీర్, గురుదీప్‌సింగ్ తదితరులున్నారు.

పుస్తకాలు చదవడం ద్వారా ఎందరో ఉద్యోగాలు పొందారు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థలో అన్నిరకాల పుస్తకాలు అందుబాటులో ఉండడం మూలంగా అన్ని పోటీపరీక్షలకు సిద్ధమవు తున్న ఎందరో ఉద్యోగాలు పొందారని ఆ సంస్థ కార్యదర్శి పి.పద్మజ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల ప్రకటించిన స్కూల్‌లైబ్రేరి యన్ పరీ క్షల ఫలితాల్లో నగర కేంద్ర గ్రంథాలయ సంస్థలో చదివిన విద్యార్థి జి.కష్యప్ 'గురుకుల స్కూల్ లైబ్రేరియన్'గా ఉద్యోగం వచ్చినందుకుగాను మంగళవారం గ్రంథాలయం ఆవరణ లో ఘనంగా సత్కరించే కార్యక్రమం జరిగింది. నగర కేంద్ర గ్రంథాలయంలో పుస్త కాలు చదవి ఉద్యోగం రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఇతర విద్యార్థినీ విద్యార్థులు ఇదే విధం గా ఏకాగ్రతతో, అంకితభావంతో చదివి పోటీపరీక్షల్లో నెగ్గి ఉద్యోగంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం గ్రేడ్-1 లైబ్రేరియన్ మదన్మోహన్, గ్రేట్-2 లైబ్రేరియన్ వెంకటేశ్వర్‌రెడ్డి, అవినాష్, వెంకటేశ్‌యాదవ్, ముతయం, మహేశ్వరి, ఉమ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వివక్షతలేని సమాజ నిర్మాణం కోసం పౌర సమాజం సన్నద్ధం కావాలి

డిబిపి అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

సైఫాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: వివక్షతలేని సమతా ప్రపంచంను నిర్మించడానికి పౌర సమాజం సమాయత్తం కావాలని ఇంటర్‌నేషనల్ సోషల్ జస్టిస్ ఫోరం (ఐఎస్‌జెఎఫ్) ఛైర్మన్, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్ల మూరి కృష్ణస్వ రూప్ పిలుపు నిచ్చారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాడిక్కడ జాతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక న్యాయం లభించక పోతే దేశాలు, సమాజం మధ్య అంతర్యుద్ధం వస్తుందని ఈ మేరకు ఐక్య రాజ్య సమితి హెచ్చరిక చేసిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ఛైర్మన్ వి.ఎల్.రాజుఉ , పార్టీ నాయకులు బీరం సతీష్‌కుమార్, ఇటికాల గణేష్, జెఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా కామర్స్ కోర్సుకు మంచి భవిష్యత్ ఉంది

వైస్ చాన్స్‌లర్
ప్రొ.రవీందర్ యాదవ్

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్,చిత్రంలో ప్రొ.చెన్నప్ప

తార్నాక, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: ప్రపంచవ్యాప్తంగా కామర్స్ కోర్సుకు మంచి భవిష్యత్ ఉందని ఒ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. ఒయూ వాణిజ్య విభాగం యూజీ (బికాం) వార్షిక మేనేజ్మెంట్ కాన్ఫరెన్స్‌ను మంగళవారం ఒ.యూలోని కామర్స్ డిపార్ట్ మెంట్‌లో హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ కామర్స్ విధ్యలో అభివృద్ధి, బీకాం కోర్సుల ప్రాముఖ్యత పై కీలకోపన్యాసం చేశారు. అకాడమిక్ అడిట్ డైరెక్టర్ ప్రొ. బి.శ్రీనగేష్, వాణిజ్య విభాగం అధిపతి ప్రొ.డి. చెన్నప్ప మాట్లాడుతూ వాణిజ్య విద్య యొక్క ప్రస్తుత అసరాలు, ప్రాముఖ్యత గురించి చర్చించారు. ప్రొ.ఎం.గంగాధర్ కొత్తకోర్సుల ప్రవేశం,ఉన్నత విద్యారంగంలో అభివృద్ధి చెందుతున్న తీరు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.శ్రీరాములు, కన్వీనర్ ప్రొ.ఇంద్రకంటి శేఖర్,ప్రొఫెసర్లు సివి.రంజని, కవితాదేవి, జి.నరేష్ రెడ్డి, ప్యాట్రిక్, డా.శ్రీనివాస్‌తో పాటు వివిద కళాశాల నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అమృతాలయ వార్షికోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్,, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ డివిజన్ గణేష్‌నగర్‌లో వెలసిన అమృతాలయంలో తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి, మహాలక్ష్మి,శ్రీ బ్రమ రాంభికా సమేత శ్రీ మల్లికార్జునస్వామి లకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం భక్తులకు అన్నదానకార్యక్రమం పెద్దఎత్తున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, గణేష్‌నగర్ సంక్షేమ సంఘప్రతినిధులు, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బృందావన్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మంగళవారం జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్,విద్యుత్ శాఖలకు చెందిన అధికారులతో కలిసి నియోజక వర్గం పరిధి లోని మైలార్‌దేవ్‌పల్లి ,బృందావన్ కాలనీ ప్రాంతాలలో పర్యటించారు. కాలనీలలో సిసి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,విద్యుత్ దీపాలు ఏర్పాటు విషయమై బస్తీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ బస్తీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రేమ్‌గౌడ్,యూత్ ప్రెసిడెంట్ రఘు యాదవ్,రాము యాదవ్,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు.

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నేటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా 'మాదిగల జోడో యాత్ర' ప్రారంభం

వాల్ పోస్టర్లును ఆవిష్కరిస్తున్న గజ్జెల కాంతం, పిడమర్తి రవి

సైఫాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: తెలంగాణలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ 'మాదిగల జోడో యాత్ర' ఈ నెల 21వ తేదీ బుధవారం నుంచి చేపడతున్నామని తెలంగాణ ప్రజా సంఘాల జెఎసి ఛైర్మన్ గజ్జల కాంతం, మాదిగ జెఎసి వ్యవస్థాపక ఛైర్మన్ పిడమర్తి రవి తెలిపారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లును ఈ మేరకు మంగళవారం ట్యాంక్ బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట వారు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల పంతం-బిజెపి అంతం అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాత్ర 21వ తేదీన అమీర్‌పేట నుంచి ప్రారంభమై 29వ తేదీన వరంగల్‌లో ముగుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా అత్యధికంగా ఉందని, అన్ని రంగాలలో ఎంతో వెనుకబడి దుర్భర దారిద్ర్య జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలకు న్యాయం జరగాలంటే కేంద్ర ప్రభుత్వం 12 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ పార్లమెంట్‌లో చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ రిజర్వేషన్‌కు వర్గీకరణ కోసం మాదిగలు తెలుగు రాష్ట్రాలలో ఉద్యమిస్తున్నారని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలను నిలువునా మోసం చేసిందని, ఎస్సీలకు రిజర్వేషన్‌ల శాతాన్ని పెంచుతామని ప్రకటించి అన్యా యం చేసిందన్నారు. లోక్‌సభ ఎన్నికల కోసం బిజెపి ఆరాటపడుతున్నదే తప్పా కోట్లాది మంది మాదిగల గురించి పట్టించుకోవడం లేదని వారు నిశితంగా విమర్శించారు. మాదిలపై బిజెపికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ ఎన్నికలకు ముందే వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలోని 17 లోకసభ స్థానాల్లో పోటిచేసి బిజెపికి డిపాజిట్లు దక్కకుండా చేస్తామని గజ్జల కాంతం, పిడమర్తి రవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గద్దం యాదన్న, ముత్యాపాక నర్సింగ్‌రావు, బోదల బాబురావు, చంద్రశేఖర్, మల్లేష్, దేవరకొండ నరేష్, డా.సంజీవ్‌నాయక్, శైలేందర్‌సింగ్, మహేష్, గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే సంఘ్ నేతలను కలిసిన కాంగ్రెస్ నేత వేణుగోపాల స్వామి

ఎస్.సి. ఆర్.ఎంప్లాయిస్ సంఘ్ కాంగ్రెస్‌కు మద్ధతు : భరణి

అడ్డగుట్ట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు పోటీ చేసిన వారికి సంపూర్ణ మద్ధతు తెలుపుతామని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సంయుక్త ప్రధాన కార్యదర్శి ఎం.భరణి భానుప్రసాద్ తెలిపారు. సికింద్రాబాద్ పార్ల మెంట్ కాంగ్రెస్ టికెట్ కోసం ఆశిస్తున్న వేణుగోపాల స్వామి మంగళవారం సికింద్రా బాద్‌లోని ఎంప్లాయిస్ సంఘ్ సెంట్రల్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గా ఆశిస్తున్నానని, తమకు మద్ధతు తెలుపాలని విజ్ఞప్తి చేశారు. తమకు మద్ధతు తెలుపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ్ నేతలు ప్రభురాజు, ప్రసాద్, చంద్రశేఖర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

షాట్‌సర్క్యూట్‌తో కారు దగ్ధం

కంటోన్మెంట్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: షాట్‌సర్క్యూట్‌తో ఓ కారు దగ్ధమైన సంఘటన గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సికింద్రాబాద్ రేతిఫైల్ బస్టాప్ వద్ద ఓ కారులో ఇంజన్ భాగం నుంచి అకసా ్మత్తుగా మంటలంటుకున్నాయి. గమనించిన డ్రైవర్ అప్రమత్తమై బయటికి వచ్చిన కొద్ది క్షణంలోనే కారు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ఎగిసి పడుతున్న మంటలను ఆర్పివేశారు.

ఎమ్మెల్యే గాంధీ వెంటనే కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు క్షమాపణలు చెప్పాలి

వివేకానందనగర్ డివిజన్
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి

వివేకానంద నగర్ కాలనీ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : ప్రజా సమస్యలను ఏనాడు పట్టించుకోని శేరిలిం గంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు మంగళవారం వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గతంలో తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచి టిఆర్ఎస్‌లోకి చేరి నేడు బిఆర్ఎస్ నుండి ఏ పార్టీలోకి వెళ్తామా అని దిక్కులు చూస్తున్నటువంటి మీరు కాంగ్రెస్ పార్టీ కార్య కర్తల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఇంకొక్క సారి కాంగ్రెస్ పార్టీ నాయకులను గానీ కార్యకర్తలను గానీ మీ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వెంటనే గాంధీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందరికీ క్షమాపణలు చెప్పాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆగ్రహా నికి గురికావల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

రక్త దానం చేయటానికి యువత ముందుకు రావాలి

రక్త దాన శిబిరంలో పాల్గొన్న బిజెపి నాయకులు మెఘారాణి అగర్వాల్, ఉమేష్ అగర్వాల్

చార్మినార్,ఫి బ్రవరి 20 ప్రభాతవార్త : యువత రక్త దానం చేయటానికి ముందుకు రావాలని చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి కంటెస్ట్ ఎమ్మెల్యే, సీనియర్ బిజెపి నాయకురాలు మెఘారాణి అగర్వాల్ తెలిపారు.పాతబస్తీ ఘాన్సీబజార్‌లోని పి.సత్యనారా యణలో మంగళవారం ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెఘా రాణి అగర్వాల్ మాట్లాడుతూ రక్తదానం చేయటం వల్ల మరో ప్రాణాన్ని రక్షించిన వారమవుతా మని తెలిపారు.తలసీమియా అండ్ సికిల్ సెల్ సొసైటీకి బ్లడ్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు డాక్టర్.భగవంత్ రావు,పవన్ మిశ్ర,నరేష్ అవస్థి,ఉమేష్ సింగానియా, తరుణ్ అగర్వాల్,వేణు పాల్గొన్నారు.

నేషనల్ కరాటేలో మెడల్ సాధించిన కుశాల్‌చారి

ముషీరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: నేషనల్ కరాటే టోర్నమెంట్‌లో మన హైదరాబాద్‌కు చెందిన కూరెల్లి కుశాల్ చారి మెడల్ సాధించారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగిన కరాటే పోటీలలో పాల్గొన్న కుశాల్‌చారి స్పెరింగ్ పోటీలలో మెడల్ సాధించాడు.

సిఖ్ సమాజ్‌లకు ఎల్లప్పుడు అండగా ఉంటా

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన అమీర్‌పేట్ గురుద్వార్ నూతన కార్యవర్గం

కంటోన్మెంట్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: సిఖ్ సమాజ్‌లకు ఎల్లప్పుడు అండగా ఉంటూ సమస్యల పరిష్కా రానికి నిరంతరం కృషి చేస్తానని, మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలి పారు. అమీర్‌పేట్‌లోని గురుద్వార్ కమిటీకి ఎన్నికలు జరిగాయి. నూతన కార్యవర్గం మంగళవారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో కలిసి అభినం దనలు తెలియజేశారు. అధ్యక్షులుగా దర్శన్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా సురేందర్‌లు ఎన్నికైనందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడు తూ గత 10 సంవత్సరాల నుంచి సిఖ్ సోదరులకు అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. సిఖ్ వాడల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, సిఖ్ సమాజ్ ప్రతినిధులు టిల్లూ, సుమిత్ సింగ్, అజ్జు, లాహోర్ సింగ్ పాల్గొన్నారు.

కొమరంభీం కాలనీ ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలి

ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ

మహా ధర్నా చేస్తున్న కొమరంభీం కాలనీ ఆదివాసీయులు

ధర్నాచౌక్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: ఆ ది ఎా నో ల ు గుడిసెలు వేసుకుని నివసిస్తున్న కొమ రంభీం కాలనీలోని ఇంటి స్థలాలకు ప ట్టాలు మంజూరు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నా య్ ు లు విజ్ఞప్తిచేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తుడుందెబ్బ పిలుపు పేరుతో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేసించి సమితి అధ్యక్షులు మైపతి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ మన దేశానికి స్వతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ పాలక ప్రభుత్వాలు ఆదివాసీల సమస్యలు పరిష్కరించటంలో విఫలమయ్యారని ఆరోపించారు. అనేక సంవత్సరాలుగా కొమరంభీం కాలనీలో ఆదివాసీలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ఇంటి స్థలాలకు ఇప్పటి వరకు పట్టాలు మంజూరు చేయలేదని అన్నారు. గొడం గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ మహాధర్నా కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు కొడప్ప నగేష్, సాగబోయిన పాపా రావు, హెదుర్ జలపతి, సొయం జంగు, గొడం రేణుక, పెందుర్ పుష్పనిరాణి, సోయం లలితాబాయి తదితరులు పాల్గొన్నారు.

మిస్టర్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీల విజేత రాహుల్

పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు

గచ్చిబౌలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: గచ్చిబౌలి స్టేడి యంలో నిర్వహిం చిన మిస్టర్ ఇండి యా బాడీ బిల్డింగ

అయోధ్య భవ్య రామ మందిరానికి బయలుదేరిన బిజెపి కార్యకర్తలు

అయోధ్యంకు తరలివెళ్తున్న బిజెపి నాయకులు

ఆదిభట్ల ఫిబ్రవరి20,ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బిజెపి నాయకులు అయోధ్య భవ్య రామ మందిరానికి బయలుదేరడం జరిగింది.అయోధ్య రామ మందిరం సందర్శనానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక ట్రైన్‌లో ఇబ్రహీం పట్నం మున్సిపాఇటీలోని శేరిగూడ గ్రామానికి సంబంధించిన బిజెపి నాయకులు ,ఇబ్రహీంపట్నం నాయకులు కలిసి అయోధ్యకు సోమవారం బయలుదేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ...నరేంద్ర మోడీతోనే రామ మందిరం సాధ్యమైందని ప్రతి ఒక్క హిందువు కూడా రామ మందిరాన్ని సందర్శించి వారి జన్మ సకారం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లింగం శ్రీకాంత్, రావుల కృష్ణ,నర్ర మల్లేష్,గొట్టం శ్రీశైలం,కమాటి శ్రీనివాస్,ముది గొండ వెంకటేష్,నరసింహా రెడ్డి,ఆకుల సంతోష్, పాల్గొన్నారు.

యాచారం నూతన సిఐకు శుభాకాంక్షలు వెల్లువ

యాచారం ఫిబ్రవరి20,ప్రభాతవార్త :

యాచారం పోలిస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ శంకర్ కుమార్‌ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి వరికుప్పల సుధాకర్ పార్టీ శ్రేణులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడు తూ....యాచారం మండలం ప్రశాంతతకి నిలయమన్నారు. మండ లంలో శాంతిభద్ర పరీరక్షణలో పోలీసుల పాత్ర మరుకైనదని అందుకు పోలీసులు మద్యపాన నిషేదం,డ్రగ్స్ వంటి మారకద్రవ్యా లు లాంటివి నివారించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. యా చారం మండలంలో సంపూర్ణంగా సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.మరమ్మత్తుల నోచుకోలేని సిసి కెమెరాలు తక్షణ మే మరమ్మత్తులు చేయించి ఉపయోగంలోకి తీసురావాలని అన్నా రు.నేరాల అరికట్టడంలో సిసి కెమెరాలు పాత్ర కీలకమైనదని వాటి ని విస్మరించరాదని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డేరంగుల పాండు,అజయ్ కుమార్, ప్రవీ ణ్ రెడ్డి,శ్రీనివాస్, ఈశ్వర్,ఈదయ్య, రంగారెడ్డి, మహేష్, గ్రామ స్తులు,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్,తహసీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

తూంకుంట మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకట గోపాల్‌ను మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానం చేసిన దృశ్యం

శామీర్‌పేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

తూంకుంట మున్సిపల్ నూతన కమిషనర్‌గా వెంకట గోపాల్ బది లీపై వచ్చి బాధ్యతలు స్వీకరించటంతో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించి స్వాగతించారు. మంగళ వారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయం లో వారు మర్యాదపూర్వకంగ కలిశారు. ఆ తరువాత శామీర్‌పేట మండల నూతన తహసీల్దార్ యాదగిరిరెడ్డిని కూడ వారు మర్యా దపూర్వకంగ కలిసి సన్మానించారు. తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయ కులు పాల్గొని వారు సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు బి.జైపాల్‌రెడ్డితో పాటు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపిపి వి.లక్ష్మినారాయణ, మాజీ సర్పంచు రాంచందర్, మాజీ ఉపసర్పంచులు రాజు, శంకర్ గౌడ్, మురళిగౌడ్, శ్రీనివాస్‌యాదవ్,పి.లక్ష్మినారాయణ, ధర్మారెడ్డి, జాఫర్, జగదీశ్వర్‌గౌడ్, రాంచందర్‌యాదవ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు పంపిణీ

తుర్కపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు పంపిణీ చేసిన దాత దాసరి రవి, పాల్గొన్న తదితరులు

శామీర్‌పేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువు తున్న విద్యార్థులకు స్థానిక మాజీ ఎంపిటిసి, స్వర్గీయ దాసరి ము త్యాలు జ్ఞాపకార్థంగ ఆయన కుమారుడు దాసరి రవి ఆల్‌ఇన్‌వన్ బుక్స్‌ను ఉచితంగ అందజేశారు. మంగళవారం శామీర్‌పేట మండ లంలోని తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు దాసరి ముత్యాలు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు దాత దాసరి రవి ఆల్‌ఇన్‌వన్ బుక్స్‌ను అందజేశారు. దీనిలో ఆయ నతో పాటు దాసరి అనిల్, రవీందర్‌రెడ్డి, ఆర్.యాదగిరి, ఆచయ్య, సాయిబాబు, మహేశ్, నరేందర్, దాసరి సంజీవ, దాసరి వీరేశ్, బాల్‌రాజ్, రాజేశ్‌గౌడ్, దాసు, యూత్ అధ్యక్షులు శ్రీధర్ ముది రాజ్, షేక్ ఇబ్రహీం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్‌లైట్లకు మరమ్మతులు పనులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో పలుచోట్ల హైమాస్ట్‌లైట్లకు మరమ్మ త్తు పనులు చేపట్టారు. పలు వార్డులో గత కొన్ని రోజులుగా స్తంభా ల లైట్లకు రస్ట్ రావడంతో వెలగక రాత్రి పూట పాదచారులు, వాహ నదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మున్సిపల్ చైర్‌ప ర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ సిబ్బంది చేత క్రేన్ సహ యంతో ప్రధాన రహదారిపై ఉన్న లైట్లకు మరమ్మత్తులు చేయిం చారు. ఎన్‌ఎఫ్‌సీనగర్, కొండాపూర్, బాలాజీనగర్, గాంధీనగర్ కాలనీలో త్వరలో లైట్లకు మరమ్మత్తులు చేపడుతామని ఆమె తెలిపారు. కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, లైన్‌మెన్‌లు ఉన్నారు

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించండి

- తెలంగాణ అంగన్వాడి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి
- జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల ధర్నా
- పిఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడీలు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ అంగ న్వాడి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు రంగారెడ్డి జల్లా యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. ఎన్నికల ముందు అంగన్వాడి కార్యకర్తలు, ఆయాల సమస్యలు పరిష్కరించాలని దర్నా నిర్వహిస్తే అప్పటి మాజి మంత్రి హరీష్ రావు, ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్‌లు చర్చలు జరిపి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. పదవి విరమణ సమయంలో ఆంగన్వాడి కార్యకర్తలకు రూ.రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు, అదేవిదంగా పెన్షన్, పిఆర్సి, 5శాతం ఐఆర్‌లు ఇచ్చి మిని సెంటర్లను మేయిన్ సెంటర్లుగా మార్చుతామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమ సమస్యలు పరిష్కరిస్తారని అనుకున్నాం కాని ప్రభుత్వం ఏర్పాడి మూడు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు జీతాలే ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలకు పెంచి, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, మే నెలలో సెల వులు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియూ జిల్లా అధ్యక్షులు రా జు. యూనియన్ జిల్లా కార్యదర్శి కవిత, అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, సి హెచ్ ఎల్లేష, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు లక్ష్మి, నాగమణి తదితరులున్నారు.

సామాజిక తనిఖీలు నిర్వహించిన అధికారులు

సామాజిక తనిఖీలో వివరాలు సెకరిస్తున్నా అధికారులు

-పలు జీపీలో చేసిన పనులకు అధిక బిల్లులు
-రూ.1.62 కోట్ల రికవరీకి ఆదేశాలు
-మండల కేంద్రంలో క్యూసీ నిర్ధారణకు రిఫర్

బంట్వారం, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :

గత 2022 ఏప్రిల్ 01, నుండి 2023 మార్చి 31 వరకు మండల వ్యాప్తంగా జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన వివిధ ప నులకు గా ను మంగళవారం 15వ సామాజిక తనిఖీ నిర్వహించారు. ఇందులో పలు గ్రామ పంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం, నిర్వహణ లోపంతో వివిధ ప నులలో అవకతవకలు వెలుగు చేశాయని ఏపీడీ సర ళాదేవి పేర్కొన్నారు. సామాజిక తనిఖీ బృందం తేల్చిన వివరాలు ఇలా ఉన్నాయి... యాచారం, తొరుమామిడి, సల్బతాపూర్, బంట్వారం గ్రామాల్లో చేపట్టిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం ప నుల్లో నిర్ధారిత పనులకన్నా అదనపు బిల్లులు చేశినట్లు తేలింది. యాచారం రూ .15822లు , తొరుమామిడి రూ 11504లు, సల్బతా పూర్‌లో చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోవడం, బంట్వారంలో చేసిన పనులకు సంబందించిన వాటికి ఫోటోలు లేకపోవడం, సరైన ఆధారాలు చూపకపోవడం జరిగింది. అదేవిదంగా అనేక గ్రామాల్లో నాటిన మొక్కలకు క్షేత్ర స్థాయిలో ఉన్న మొక్కలకు పొంతన లేకుండా మారింది. ఇదే కాక కూలీలకు చెల్లించిన రికార్డుల్లో అదనంగా బిల్లులు ఇచ్చినట్లు ఆడిట్ సిబ్బంది తేల్చారు. సల్బతాపూర్ లో ఒక పోలీస్ కానిస్టేబుల్ కూలి ప నులు చేసినట్లు మాస్టర్లు నమోదు చేసి, బిల్లులు చేశా రు. అదేవిదంగా జనిగామా అంతప్ప, అల్లిపురం భాస్కర్ లు చనిపోయినప్పటికీ కూలి ప నులు చేసినట్లు రికార్డులు చేశారని తేల్చారు. బొపునారంలో 13 రోజులు పని చేయకున్నా అదనంగా రూ 2251లు చెల్లించారు. ఇలాటివి ఇతర గ్రామాల్లో సైతం వెలుగు చూసింది. సుల్తా న్‌పూర్ లో మాజీ సర్పంచ్ నర్సిములు మల్లింపు కాలువలు ప నులు చేసినట్లు రికార్డులు చేసి, ఆయన అకౌంట్ లో రూ 3643లు జమచేశారని తేలింది. ఇలాటివి మండల వ్యాప్తంగా మొత్తం రూ 1,62,725లు ఉన్నట్లు తేలింది. వీటికి సంబందించిన ఆధారాలు 15 రోజుల్లో చూపాలని, లేదా రికవరీ చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్, ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో ఏ రాములు, ఎంపీవో విజయకుమార్, ఏపీవో సుధాకర్, అంబుడ్స్‌మెన్ జి రాములు, వీవీవో భార్గవి ఎస్ఆర్‌పి రజిత తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ నిధులును పూర్తిగా వినియోగించాలి

-మిషన్‌భగీరథ ద్వారా ప్రజలకు నీటిని అందించాలి
-అక్రమ నిర్మాణాలు, నాలాల ఆక్రమణపై చర్యలు : ఎంపిపి

చౌదరిగూడలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ప్రత్యేకాధికారి సాంబశివరావు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

జాతీయ గ్రామీణ ఉపాధి హమీ పథకం కింద చేపట్టిన పనులను పూర్తిస్థాయిలో చేపట్టి నిధులు వినియోగించుకోవాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళ వారం పలు అభివృద్ధి పనుల నిధులకు సంబంధించి కార్యక్రమాలపై ఆయన మేడ్చల్ డిఆర్‌డిఓ-గ్రామప్రత్యేకాధికారి సాంబశివరావుతో కలిసి సమీక్ష సమావే శం నిర్వహించారు. అనుమతిలేని కట్టడాలు, నాలాల వద్ద స్థలాలు ఆక్రమణపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. పంచాయతీపరిధిలో ఉన్న 62 కాలనీలో మిషన్ భగీరథ నీరు ప్రజలకు అందిం చేందుకు పైపులైన్, గేట్‌వాల్స్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామంలో ఇంకా అవసరమైన రోడ్ల కు సంబంధించి అంచనాలను రూపొందించి నిధుల కేటాయింపుకు కృషి చేయాల న్నారు. పోస్టాఫీస్‌కు గది ఏర్పాటు సమయానికి పూర్తి కాలేదని తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిపి పేర్కొన్నారు. ఈసమావేశంలో ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, నిరుడి రామారావు, మండల పరిషత్ ఏఇ పల్లా వెంకట్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఇ పరమేశ్, గ్రామకార్యదర్శి శశికుమార్, మాజీ వార్డుసభ్యులు రదమల్ల బోజిరెడ్డి, మంచాల సుధాకర్, పనులాది నర్సింగ్‌రావు, బిల్‌కలెక్టర్లు పాల్గొన్నారు.

పండరిపూర్‌లో వాటర్‌ప్లాంట్ ప్రారంభం

సిర్గాపూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అంతర్గాం గజంద్ర మోక్ష ఆశ్రమం పీఠాధిపతి శ్రీకరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆధ్వర్యంలో పండరీపూ ర్‌లో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, వంటశాల గదిని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి జూకల్ ఎమ్మెల్యే గంగారం, డిసిసిబి మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ శ్రీకరణ్ గజేంద్ర భారతి మహారాజ్ సేవలు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటకలో భక్తులు మార్గదర్శనంగా ఉంటున్నాయన్నారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్య దర్శి చంద్రశేఖర్‌రెడ్డి, పాండురంగ స్వామి భక్తులు వెంకట్‌రామ్‌రెడ్డి, సంజీవులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ జాతరలో కుస్తీ పోటీలు

న్యాల్‌కల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కొండ గట్టుపై శుక్రవారం నుంచి కొనసాగుతున్న హజ్రత్ పీర్‌గైబ్ సాహెబ్ జాతర ఉత్సవాల్లో మంగళవారం కుస్తీపోటీలు నిర్వహించారు. జాతరలో నిర్వ హించే కుస్తీపోటల్లో తలపడేందుకు కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణలోని ఆయా ప్రాంతాల నుంచి మల్లయోధులు తరలివచ్చి కుస్తీ పడుతూ ఉంటారు. కుస్తీపోటీలను తిలకించేందుకు ఆయా ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని కేరింతలు కడుతూ మల్ల యోదులను ఉత్సాహ పరిస్తూ పోటీలను తిలకించడం ఆనవాయితీగా మారింది. కుస్తీ పోటల్లో కొల్హాపూర్‌కు చెందిన లింగరాజ్ విజేతగా నిలువగా మండలంలోని ముంగి గ్రామానికి చెందిన సయ్యద షకీల్ 20వేల 50రూపాయల నగదును బహుమతిని అందించి అభినందించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్య దర్శి రోహిత్ కులకర్ణి, మాజీ సర్పంచ్ శివశంకరయ్యస్వామి, జాతర కమిటి అధ్యక్షులు యునూస్ ఖాన్, నాయకులు పడకంఇ వెంకట్, అడివప్ప, భద్రుస్వామి, శివస్వామి, గొల్ల నర్సింలు, గొల్ల జగన్నాథ్, బొల్లి శ్రీనివాస్, మహభూబ్ వాహబ్, మహమూద్ పాటిల్ తది తరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి

-కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ సింధూ

రామచంద్రాపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: భారతీనగర్ డివిజన్ పరిధిలోని మాక్స్ సొసైటీ కాలనీకి వెళ్లే దారిలో భేల్‌స్థలం దుర్గంద భరితం గా మారిందని కార్పొ రేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ భేల్ స్థలంలో రోడ్డుకు ఇరువైపుల చెత్తాచెదారం పేరుకుపోయిందని, దుర్గంధభరితంగా ము క్కుపుటలదిరేలా దుర్వాసన వెదజల్లుతోందని పేర్కొన్నారు.గతంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో శుభ్రం చేయించినా ఫలితం లేకుండా పోయిందని, భేల్ యాజమా న్యంతో చర్చించి పరిశుభ్రతకు తగు చర్యలు తీసుకోవాలని, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సభలో కార్పొరేటర్ వివరించారు. డివిజన్ పరిధిలో రెండు మాసాల నుంచి గార్బేజ్ టిప్పర్‌లను తగ్గించడం జరిగిం దన్నారు. గ్రీన్ వేస్ట్ వాహనం రాంకీ వారిచే మరో వాహనం ఏర్పాటు చేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికుల కొరత ఉంని, కొత్త శానిటేషన్ గ్రూప్స్‌ను మంజూరు చేయాలని కౌన్సిల్‌కు వినతి చేశారు.

గుండె ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన

న్యాల్‌కల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: గుండె ఆరోగ్యంపై విద్యార్థులకు మంగళవా రం అవగాహన కల్పించారు. మండలంలోని మెటల్‌కుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సిపిఆర్‌పై అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ సిఆర్‌పి చేసే విధానాన్ని, ఫలితంగాదక్కే ప్రయోజనాలపై వివరంగా విద్యా ర్థులకు వివరించారు. కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినియోగదారుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

శామీర్ పేట ఫిబ్రవరి20,ప్రభాతవార్త : శరీరం ,గ్రహం సంక్షేమం దిశగా తమ సుస్థి రమైన విధానం కోసం మొక్కలు ఆధారిత ఆరోగ్యకరమైన ప్రత్నామ్నాయలు గణనీయ మైన ప్రాధాన్యతను సంపాదించాయి.మొక్కలు నుండి వచ్చే ఆహారం అనుసరిస్తూ ,శాకాహారులు విస్తృత శ్రేణి రకాలు ,ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్ కస్టమర్స్ ఎంచుకోవడాని కి వేగన్ స్టోర్‌ను అమేజాన్ రూపొందించి.వినియోగదారులకు తీసుకువచ్చింది.

జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశం

పాపన్నపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: విద్యార్థులు క్రమశిక్షణతో విద్య ను అందుకుని ఉన్నతులుగా ఎదగాలని పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు అన్నారు. మంగళవారం కళాశాలలో ఇంటర్ మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, సంతోష్, జూలకంటి శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, రమేష్, సంధ్యారాణి, అరుణ, విజయ్, రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

27న గీత భూపాల్‌రెడ్డి కళాశాల వార్షికోత్సవం

రామచంద్రాపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివి జన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలోని గీత భూపాల్‌రెడ్డి జూనియర్ కళాశాలలో ఈ నెల 27వ తేదీన వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళ వారం కళాశాల పరిసరాలను పరిశుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతను స్థానిక కార్పొరేటర్ బూరుగద్ద పుష్పనగేషన పరిశీలించారు. కళాశాల పరిసరా ల్లోని పిచ్చిమొక్కలను జిహెచ్ఎంసి సిబ్బంది, ఎంతమాలజీ సిబ్బందితో కార్పొరేటర్ పరిశుభ్రయం చేయించారు. వార్షికోత్సవ కార్యక్రమానికి అతి రథులు హాజరవుతున్నందున తగు ఏర్పాట్లు చేయిస్తున్నామన్నారు. కార్య క్రమంలో కాలనీ అధ్యక్షులు రాజు గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రామ్‌రెడ్డి, విఠల్ రెడ్డి, వీరశెట్టి,చక్రవర్తి, రమేష్ బాబు, లింగం, అంజయ్య, రజిని పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

పాపన్నపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: మండల పరిధిలోని నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన శంకర్‌గౌడ్ ఇటీవల మృతి చెందగా బిఆర్ఎస్ నాయకులు ఏడుపాయల శ్రీనివాస్‌గౌడ్ మృతుడి కుటుంబానికి మంగళ వారం రూ. 5వేల ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు తోగిట శేఖయ్య, నాయకులు దండోళ్ల సామెల్, వార్డు సభ్యులు మతుకు మల్లేశం, తలారి నర్సింలు, పోలబోయిన నాగయ్య, భూపాల్, సుదర్శన్, సూర్యసింహ, పాలంచ రాములు, గుండు దుర్గయ్య పాల్గొన్నారు.

ఆసుపత్రికి నోటీసు బోర్డు బహూకరణ

నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: మండలంలోని కర్‌స్‌గుత్తిలోని గ్రామంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంకు జగన్‌లాల్ జ్ఞాపకార్థం జగన్‌లాల్ కుమారుడు జైస్వాల్ నోటీసు బోర్డును అందచేశారు. కార్యక్రమంలో డాక్టర్ స్వప్న, సూపర్‌వైజర్ గురుస్వామి, మాజీ ఉప సర్పంచ్ ఇందమ్మ శివరాజ్, గ్రామస్థులు అమ్రేష్ గడ్డి విఠల్‌రెడ్డి సునీల్‌చారి, శివగడ్డే కృష్టారెడ్డి, దర్శన్ బాలజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నర్సాపూర్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: విద్యార్థులు శ్రద్దగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రిసోర్స్ పర్సన్ సునీతారాకేశ్ అన్నారు. మంగళ వారం నర్సాపూర్ మండలం చిప్పల్‌తుర్తి గ్రామ సమీపంలోనున్న కెజిబివి పాఠ శాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటి బచావో, భేటి పడా వో కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిసోర్స్ పర్సన్ సునీతారాకేశ్ విద్యార్థు లకు పలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. చిన్న వయస్సులో బాల్యవివాహాలు చేసుకోకుండా బాగా చదువుకోవాలని ఆమె సూచించారు. చదువుతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.క్రమశిక్షణ కలిగి శ్రద్ధగా చదువుకొని సమాజంలో ఉన్నత వ్యక్తులుగా ఎదగి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో సిడిపివో హేమాబార్గవి, కెజిబివి పాఠశా ల ప్రిన్సిపాల్ శ్వేత,ఉమెన్ టీం కోఆర్డి నేటర్ సంతోషి,జెండర్ స్పెషలిస్ట్ కవిత,నాగమణి, ఫైనాన్సియల్ లిటరసీ రమేశ్, ఉపాధ్యాయులు , విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అనిల్‌కుమార్‌కు కాంగ్రెస్ నేతల సన్మానం

రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి రాధాకృష్ణ

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

రాజ్యసభసభ్యులుగా ఎన్నికైన అనిల్‌కుమార్ యాదవ్‌ను ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. హైదరాబాద్‌లో శాసన సభ వద్ద ఎంపీ అనిల్‌కుమార్‌ను కలిసి శాలువా, పూలదండలతో సన్మా నించి శుభాకాంక్షలు తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు మా మి ండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఎంపిని కలిసి వచ్చారు. మున్సిపల్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులుయాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీ వరెడ్డి, మేకల సునీల్‌కుమార్‌లు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో సీసీ రోడ్లు నిర్మించాలి

ఎన్ఎఫ్‌సీనగర్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ పావనియాదవ్, కౌన్సిలర్ రమాదేవి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

అభివృద్ధి పనుల నిర్వహణలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటిం చాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 2వ వార్డులోని ఎన్ఎఫ్‌సీనగర్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.9 లక్షలతో చేపట్టిన సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనుల ను చైర్‌పర్సన్ పావనియాదవ్ స్థానిక కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవితో కలిసి పరిశీలించారు. సిసి రోడ్ల నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ పూర్తి నాణ్య తను పాటించాలని వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేయాలన్నారు. కాలనీ ల్లో ప్రజలకు అవసరమైన చోట్ల సిసి రోడ్లు, భూగర్భడ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామని ఆమె తెలిపారు. మాజీ వార్డుసభ్యురాలు విమలరెడ్డి, 2వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు యాదగిరిరావు, కాలనీవాసులు పందిరి శశికల, సల్ల శివ, అంజనేయులుగౌడ్, యాదయ్య పాల్గొన్నారు.

అమరుడు సిరిపురం యాదయ్యకు ఘననివాళి

రాష్ట్ర తైక్వాండో జనరల్ సెక్రటరీగా ప్రభాకర్ గౌడ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి20,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ గౌడ్ ఎన్నికైనారు.మంగళవారం గద్వాల్‌లో నిర్వహించిన ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా శరత్ చంద్ర,తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుండి ఎన్నికల పరిశీలుకుగా అచ్యుత్ రెడ్డి హాజరైయ్యారు.దశబ్దాలుగా శిక్షణ ఇస్తున్నా ఆయన ఎన్నిక పట్ల వికారాబాద్,వనపర్తి,మహబూబ్‌నగర్ ,నారాయణ పేట జిల్లాల తైక్వాండో అసోసియేషన్ సభ్యులు స్వామి,మురారి, వెంకటేష్,రవి,మహేష్,శేఖర్,సవీద్,అభిమానులు,అభినందించారు.

మొండిగౌరెల్లిలో డ్రోన్ పోర్టు ఏర్పాటు స్థలం పరిశీలన

యాచారం ఫిబ్రవరి20,ప్రభాతవార్త :

యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామంలో ఇబ్రహీంపట్నం ఆర్డివో యాచారం తహసీల్దార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి మంగళవారం పరిశీలించారు.డ్రోన్ పోర్టు ఏర్పాటుకు అవసరమయ్యే 20 ఎకరాల స్థలాన్ని ఆర్డివో అనంతరెడ్డి ,మండలంలోని మొండి గౌరెల్లి రెవన్యూ పరిధిలోని 19వ సర్వే నెంబర్‌ను స్థానిక ఎమ్మార్వో అయ్యప్పతో కలిసి పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.డ్రోన్ పైలెట్లకు శిక్షణ ఇచ్చేందుకు స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి జిల్లా పరిషత్ నిధులు

-మేడ్చల్ జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి

మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి

మేడ్చల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ఃి

శ్రీరంగవరం గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని మేడ్చల్ జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ విజయనందరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ, అంబేద్కర్, గాంధీ విగ్రహాన్ని జడ్పిటిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేడ్చల్ మండలంలోని వివిద గ్రామాల్లో అవసరమగు చోట జిల్లా పరిషత్ నిధులను వెచ్చించి అభివృద్ధి చేశామని తెలిపారు. గ్రామాల మౌళిక వసతుల ఏర్పాటుకు పాటుపడినట్లు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్‌ను ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

అరుణ హాస్పిటల్ హాస్పిటల్లో ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

ధారూర్,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కొత్తగా నిర్మించిన అరుణ హాస్పటల్‌ను తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండల కేంద్రంలో హాస్పిటల్ ప్రారంభించడం శుభ పరిణామమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.ఈసందర్భంగా హాస్పటల్ యజమాన్యం స్పీకరు ి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అసోసియేషన్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాములు, డాక్టర్ పుష్ప ,డాక్టర్ భవిత, డాక్టర్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ వెంకట నర్సింహా రెడ్డికి సన్మానం

మూడుచింతలపల్లి మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటనర్సింహారెడ్డిని సన్మానించిన మాజీ సర్పంచు జామ్ రవి, ఎంపిటిసి నాగరాజు, పలువురు నాయకులు

శామీర్‌పేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మూడుచింతలపల్లి మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకట నర్సింహారెడ్డిని మూడుచింతలపల్లి గ్రామ మాజీ సర్పంచు జామ్ రవి, గ్రామ ఎంపిటిసి సభ్యుడు పి.నాగరాజు, పలువురు నాయకులు సన్మానించారు. మూడుచింతలపల్లి మండల కార్యాలయంలో తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డిని వారు సన్మానించి స్వాగతించారు. మాజీ సర్పంచు జామ్ రవి, ఎంపిటిసి సభ్యుడు పి.నాగరాజు, పలువురు నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగ కలిసి సన్మానించారు. ఆ తరువాత మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, మాజీ సర్పంచు పి.బాలనర్సింహ్మ, కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మరి కొందరు నాయకులు కలిసి నూతన తహసీల్దార్ వెంకటనర్సింహ్మారెడ్డిని సన్మానించారు.

సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

-డిడిఎన్ఎస్ జిల్లా అధ్యక్షుడు లోకూర్తి జయతీర్థాచారీ

కొడంగల్,ఫిబ్రవరి 20ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి,దూప దీప నైవేద్య అర్చకుల రాష్ట్ర కార్యవర్గానికి సంఘం జిల్లా అద్యక్షులు లోకూర్తి జయతీర్థాచారీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మంగళవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతు వేతనాలు అందడం లేదని మంగళవారం ఛలో సెక్రటేరియేట్ కార్యక్రమం నిర్వహించ తలపెట్టగా సోమవారం దేవాదాయ శాఖ అధికారులు డిడిఎన్ఎస్ అర్చక రాష్ట్ర కార్యవర్గంతో జరిపిన చర్చల్లో అర్చకుల వేతనాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.అయితే మంగళవారం సాయంత్రం అర్చకులకు తమ ఖాతాల్లో వేతనాలు పడినట్లు సమాచారం అండంతో హర్షం వ్యక్తం చేశారు.ఇందుకుగాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి,డిడిఎన్ఎస్ రాష్ట్ర అద్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవశర్మ, దేవాదాయ శాఖ కమీషనర్‌కు,దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖకు ఈ సందర్భంగా అర్చక సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తూంకుంట మున్సిపాల్టీ కౌన్సిలర్ల క్యాంపులతో ఉత్కంఠత..?

-22న అవిశ్వాసంపై సమావేశం

-వేరువేరుగా (రెండు) గ్రూపులలో కౌన్సిలర్లు

తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయ భవనం దృశ్యం

శామీర్‌పేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

తూంకుంట మున్సిపాల్టీ కౌన్సిలర్ల క్యాంపులతో ఉత్కంఠత నెలకొంది. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావుపై, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డిలపై అవిశ్వాసం కోసం 11మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస పత్రాలు అందించిన సంగతి తెలిసిందే. అయితే ఈ నెల 22వ తేదీన అవిశ్వాసం విషయంపై కౌన్సిలర్ల సంతకాల పరిశీలన, అవిశ్వాసంపై కౌన్సిలర్ల హాజరు కోసం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తూంకుంట మున్సిపాల్టీలో 16మంది కౌన్సిలర్లు ఉన్నారు. 13మంది బిఆర్ఎస్ పార్టీ వారు కాగ 3ముగ్గురు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఉన్నారు. అయితే బిఆర్ఎస్ పార్టీలో రెండు గ్రూపులు ఏర్పడి కౌన్సిలర్లు చైర్మన్, వైస్‌చైర్మన్ పదవుల కోసం కాంగ్రెస్ పార్టీ ఇద్దరి కౌన్సిలర్ల మద్దుతుతో అవిశ్వాసం పెట్టటానికి జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాసం కోసం పత్రాలు అందజేసిన సంగతి తెలిసిందే. అయితే ఇండిపెండెట్లుగా గెలిచిన ముగ్గురు కౌన్సిలర్లు గెలిచిన కొన్ని నెలల తరువాత బిఆర్ఎస్‌లో చేరటం జరిగింది. అదే విధంగ బిఆర్ఎస్ నుంచి ఓ కౌన్సిలర్ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. అయితే బిఆర్ఎస్ పార్టీకి చెందిన 9మంది కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు అవిశ్వాసం కోసం సంతకాలు చేయటం జరిగింది. ఈ నెల 22వ తేదీన అవిశ్వాసం కోసం సమావేశం ఉండటంతో ఉత్కంఠత.. కొనసాగుతుంది. అయితే తాజాగ పరిణామాలు ఉత్కంఠతగ సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. చైర్మన్, వైస్‌చైర్మన్‌లతో పాటు మరో 13మంది కౌన్సిలర్లు వేరువేరుగా క్యాంపుల్లో ఉన్నారని స్పష్టం అవుతుంది. కేవలం తూంకుంట 7వ వార్డు కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్ మాత్రమే ఎవరి క్యాంపునకు వెళ్లలేదని సమాచారం. అవిశ్వాసంలో నెగ్గి చైర్మన్ పదవిని సాధించాలని ఎస్.రజినివేణుగోపాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ పదవిని ఇ.ఉమశ్రీనివాస్‌లు దక్కించుకోవటానికి పథకంతో పలువురు కౌన్సిలర్లతో క్యాంపులకు వెళ్లటం జరిగింది. ఇదీ ఇలా ఉండగ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డిలు కూడ తమ పదవులను కాపాడుకోవటానికి కొందరు కౌన్సిలర్లతో క్యాంపులకు వెళ్లటం జరిగింది. ఈ అవిశ్వాసం విషయంలో ఒకరు, ఇద్దరు కౌన్సిలర్లు మాత్రమే డైలామాలో ఉంటూ కీలకం అవుతున్నట్లు స్పష్టం అవుతూ ఉన్నప్పటికీ వారిలో మాత్రం ఉత్కంఠత కొనసాగుతుంది. తూంకుంట మున్సిపాల్టీకి చెందిన కౌన్సిలర్ల క్యాంపులతో మరింత రాజకీయం వేడెక్కిందని చెప్పవచ్చు. ఈ విషయం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో చర్చనీయాంశంగ మారింది. మరో రెండు రోజుల్లో ఈ అవిశ్వాస సమావేశంతో ఈ ఉత్కంఠతకు తెరపడనుంది.

విద్యా, వైద్య సమస్యలను పరిష్కరించాలి : జడ్పీటిసి దశరథ్‌నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటిసి దశరథ్‌నాయక్

కడ్తాల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

జిల్లా పరిషత్‌లో మంగళవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ కడ్తాల్ మండలంలో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు. జిల్లాలో ఏ మండలంలో లేని సమస్యలు ఒక్క కడ్తాల్ మండలంలోనే అధికంగా ఉన్నాయని తెలిపారు. ధరణి వెబ్‌సైట్ వల్ల రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తమ ప్రభుత్వం రాగానే ధరణి వెబ్‌సైట్‌ను బంగాళాఖాతంలో కలిపేస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు కడ్తాల్ మండలంలో అనేకమంది రైతుల భూముల సమస్య పరిష్కారానికి ఎదురు చూస్తున్నారని తెలిపారు. మండలంలో చాలామంది రైతుల భూములు నిషేధి జాబితాలో ఉన్నాయని వాటిని నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతులకు పట్టాలు అందించాల్సిందిగా మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కలెక్టర్‌ను కోరారు. అలాగే ఫార్మాసిటీ కడ్తాల్ మండలంలో భూములను భూసేకరణ చేయలేదని అది చేసినట్లుగా మండల పరిధిలో ఉన్న భూములను రెవెన్యూ రికార్డుల్లో బ్లాక్ లిస్టులో పెట్టారని ఆ బ్లాక్ లిస్టులో ఉన్న భూములను తొలగించి రైతులకు న్యాయంగా పట్టా బుక్కులు అందించాలని సూచించారు. అలాగే మండలంలో ఉన్న కస్తూర్భా భవనం లేక విద్యార్థినిలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వెంటనే భవన నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండలంలో వైద్యారోగ్య సమస్యలతో రోగులకు ఇబ్బంది కాకుండా గత ప్రభుత్వం మంజూరు చేసిన 30 పడకల ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గత ప్రభుత్వం అనేక తండాలకు గ్రామ పంచాయతీలకు బిటిరోడ్లు మంజూరు చేసిందని ఆ పనులను యధావిధిగా పూర్తి చేయాలని సూచించారు.

దేవాలయ భూములను ఆక్రమించిన,నిర్మాణాలు చేపట్టినచట్టరీత్యా చర్యలు తీసుకుంటాం

-దేవాలయ భూముల పరిరక్షణ ప్రత్యేక డిప్యూటి కలెక్టర్ అనిత

దేవాదాయ భూములను పరిశీలిస్తున్న డిప్యూటి కలెక్టర్ అనిత, ప్రజాప్రతినిధులు

కడ్తాల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

దేవాలయ భూములను ఆక్రమించిన లేదా దేవాలయ భూములలో నిర్మాణాలు చేయాలని ప్రయత్నించిన అలాంటి వ్యక్తులపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని దేవాలయ భూముల పరిరక్షణ ప్రత్యేక డిప్యూటి కలెక్టర్ అనిత హెచ్చరించారు. మంగళవారం కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయ భూముల అన్యాక్రాంతంపై సర్వే నిర్వహించారు. సర్వే నంబర్ 125,130లలో సర్వే నిర్వహించి హద్దులను నిర్ధారించారు. మరో రెండు రోజులలో సర్వే నంబర్ 120లో హద్దులు నిర్ధారిస్తామని తెలిపారు. హద్దులు నిర్ణయించిన భూములలో దేవాలయానికి సంబంధించి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. దేవాలయ భూముల నుండి ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న రోడ్డును తొలగించారు. దేవాలయ భూములలో ఏర్పాటు చేసిన హద్దులను, హెచ్చరిక బోర్డులను తొలగించిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ తహసిల్దార్‌లు హరిత, విజయలక్ష్మి,ఈఒలు మోహన్‌రావు, స్నేహలత, ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ ఆంజనేయులు, డైరెక్టర్ చేగూరి వెంకటేష్, గ్రామ పెద్దలు గూడూరు శాయిరెడ్డి, ఎర్రోళ్ల రాఘవేందర్, మాలె మల్లేష్‌గౌడ్, భిక్యానాయక్ పాల్గొన్నారు.

ఉమ్మడి పాలమూరు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి అరెస్టు...

- మధ్యాహ్నం షాద్‌నగర్ కోర్టుకు తరలింపు

- వైద్య పరీక్షల అనంతరం మళ్లీ పోలీసుల అదుపులో నవీన్‌రెడ్డి

- ఏ కేసులో అరెస్టు చేశారో తెలియ తికమకపడుతున్న అభిమానులు

నవీన్‌రెడ్డిని కోర్టుకు తరలిస్తున్న శంషాబాద్ రూరల్ పోలీసులు.

షాద్‌నగర్, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త) :

ఉమ్మడి పాలమూరు మాజీ జడ్పీ వైస్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండలం మొదళ్లగూడ గ్రామానికి చెందిన నవీన్‌రెడ్డిని మంగళవారం తెల్లవారు జామున పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తెల్లవారుజామున నవీన్ రెడ్డి స్వగృహం వద్ద పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకొని శంషాబాద్ మండలంలోని రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నవీన్‌రెడ్డిపై 28 కేసులు నమోదై ఉండటంతో ఏ కేసులో అరెస్టు చేశారో తెలియక ఆయన అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తికమకపడిపోయారు. పోలీసులు విచారణ అనంతరం మధ్యాహ్నం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ నుంచి ఆయనను షాద్‌నగర్ కోర్టుకు తరలించి అక్కడి నుంచి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. వైద్యపరీక్షల అనంతరం తిరిగి మళ్లీ అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

నవీన్‌రెడ్డి పై గతంలో 28 కేసులు.

ఉమ్మడి పాలమూరు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ అయిన నవీన్‌రెడ్డిపై గతంలో 28 కేసులు నమోదై ఉన్నాయి. అయితే ఇటీవల ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో అప్పటి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు మద్దతుగా నిలుస్తూ ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై బహిరంగంగానే పలు విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన అరెస్టు కావడంతో నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశమైయింది. అనేక భూ దందాల్లో ఆయనపై కేసులు నమోదు కావడంతో ప్రస్తుతం ఆయా కేసులకు సంబంధించి పోలీసులు విచారణ జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అదేవిధంగా ఈ మధ్యకాలంలో కొంత మంది రైతులు నవీన్‌రెడ్డి మరిన్ని అక్రమాలకు పాల్పడినట్లు సైబరాబాద్ కమీషనర్‌కు పెద్ద ఎత్తున బాధితులు ఫిర్యాదు చేయడంతో ఆయా కేసులపై విచారణ జరిపేందుకే ఈ అరెస్టు జరిగినట్లు నియోజకవర్గంలో చర్చించుకుంటున్నారు.

నేను మర్డర్ చేయలే... మానభంగం చేయలే... : నవీన్‌రెడ్డి.

అరెస్టు అయిన నవీన్‌రెడ్డిని వైద్యపరీక్షల నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించిన పోలీసులు వైద్య పరీక్షల అనంతరం తిరిగి పోలీస్‌స్టేషన్‌కు వెలుతున్న సమయంలో ఆయనతో మీడియా ఏం జరిగిందని ప్రశ్నించగా... నేను మర్డర్ చేయలేదు... మానభంగం చేయలేదని కేసులు, జైలు శాశ్వతం కాదని ఎప్పుడో ఒకసారి బయటికి వస్తాం.. చూస్తామంటూ ఆయన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఉద్దేశించి మాట్లాడారు. అదేసమయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఫస్ట్ టైం శుభాకాంక్షలు తెలియజేస్తునని సంచలన వ్యాఖ్యాలు చేశారు. 2017కు సంబంధించి ఒక పాత మూసివేని కేసులో తిరిగి అరెస్టు చేసినట్లు తెలుస్తుందని ఆయన మీడియాకు వివరించారు. అయిన సివిల్ కేసులకు పోలీసులకు ఏం సంబంధం ఉందో నాకు తెలియదని,, పోలీసులపై, న్యాయ వ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని ఆయన వివరించారు. ప్రస్తుత ఎమ్మెల్యేకు తన శుభాకాంక్షలు అని ఎప్పుడు అధికారంలోనే ఉండరని మళ్లీ ప్రతిపక్షంలోకి రాకపోతాడా ఇంతా చూడకపోతామా అంటూ ఆయన వ్యాక్యానించారు.

ఆధునిక వ్యవసాయ విత్తనోత్పత్తి పద్ధతులపై శిక్షణ

తాండూరు టౌన్ ఫిబ్రవరి20,ప్రభాతవార్త : తాండూరులో విత్తన పరిశోధన ,సాంకేతిక విభాగం,రాజేంద్రనగర్ వారి ఆధ్వర్యంలో వివిధ పంటలలో ఆధునిక వ్యవసాయ విత్తనోత్పత్తిపద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని వ్యవసాయ పరిశోధన తాండూరు అధిపతి సుధారాణి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....పంట వివిధ దశాలలో బెరుకులు,కేలిలను గుర్తించి తీసి వేయడం ద్వారా జన్యుపరమైన స్వచ్ఛతను కాపాడుకోవచ్చని సూచించారు.బ్రీడర్ విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానాల నుండి సేకరించి ప్రత్యేక మెలకువలు పాటించి తద్వారా రైతు తమ పోలలోనే విత్తనోత్పత్తి చేసి స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేయవచ్చని వివరించారు.వ్యవసాయం పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ....నల్ల రేగడి భూములలో కంది పంటను జంటసాళ్ల పద్ధతిలో సాగు చేయడం ద్వారా నాణ్యమైన విత్తనాన్ని అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు.విత్తన ఉత్పత్తిలో ప్రధాన పొలం ఎంపిక,నాణ్యమైన విత్తన సేకరణ కేలీల ఏరివేత ఏర్పాటు దూరం పాటించడం ద్వారా నాణ్యమైన విత్తనాన్ని తయారు చేసుకుని అధిక దిగుబడి సాధించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ రుద్ర మూర్తి,శాస్త్రవేత్తలు స్వర్ణలత,సుకుమార్ ,ప్రభావతి, సుజాత, రాజేశ్వర్ రెడ్డి,వ్యవసాయ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ ఏజన్సీలు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డైరక్టర్ డిటీ రఘునందన్

ఇబ్రహీంపట్నం భారత్ గ్యాస్ డెలివరి, గోదాం రికార్డును పరిశీలిస్తున్న పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డైరక్టర్ డిటీ రఘునందన్

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: వంట గ్యాస్ ఎజన్సీలు వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ డెలివరి చెయకుండ నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవని పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డైరక్టర్ డిటీ రఘునందన్ హెచ్చరించారు. ఈ మెరకు పౌరసరఫరాల శాఖ అధికారులకు సిలిండర్ డెలివరిలో జాప్యం జరుగుతుందని, గ్యాస్ బుక్ చేసిన రెండు, మూడు రోజులకు వరకు సిలిండర్ డెలివరి కావడంలేదని వినియోగదారులనుండి ఫిర్యాదులందడంతో మంగళవారం ఇబ్రహీంపట్నం భారత్ గ్యాస్ గోదాం, ఆదేవిదంగా కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు గ్యాస్ ఎజన్సీలు సంతృప్తిగా సేవలందించకపోతే వారిపై చర్యలు తప్పవంటు హెచ్చరించారు. వినియోగదారులు గోదాం నుండి గ్యాస్ తీసుకేస్తే వారికి సిలిండర్ తక్కువ ధరకు ఇవ్వాలని దీనిని వినియోగదారులు వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం గ్యాస్ డెలివరి, స్టాక్ రికార్డును పరిశీలించారు.

శామీర్‌పేట మండల తహసీల్దార్‌గా యాదగిరిరెడ్డి బాధ్యతలు

-సన్మానించిన ఎంపిపి, ఎంపిటిసిలు

శామీర్‌పేట మండల తహసీల్దార్‌గా పి.యాదగిరిరెడ్డి బాధ్యతలు స్వీకరించటంతో సన్మానించిన ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, ఎంపిటిసిలు,నాయకులు

శామీర్‌పేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

శామీర్‌పేట మండల నూతన తహసీల్దార్‌గా పి.యాదగిరిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయంలో నూతన తహసీల్దార్‌గా పి.యాదగిరిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట్ జిల్లా తుంగతుర్తి మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించి శామీర్‌పేట మండల తహసీల్దార్‌గా పి.యాదగిరిరెడ్డి బదిలీపై వచ్చారు. శామీర్‌పేట మండల తహసీల్దార్‌గ విధులు నిర్వహించిన సత్యనారాయణ ఇటీవల ఎసిబికి పట్టుబడిన సంగతి తెలిసిందే. శామీర్‌పేట తహసీల్దార్‌గా యాదగిరిరెడ్డి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించటంతో శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఎస్.అశోకిరెడ్డి, ఎంపిటిసిలు ఎస్.ఇందిర, ఎ.ఇందిర, నాయకులు రాజిరెడ్డి, ఆ తరువాత శామీర్‌పేట ఎంపిటిసి సభ్యుడు డి.సాయిబాబు విచ్చేసి నూతన తహసీల్దార్ యాదగిరిరెడ్డిని సన్మానించి స్వాగతించారు.

స్పందించడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు

మేడ్చల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ఃి

సబ్ రిజిస్టార్ కార్యాలయంలో సీసీ కాపికి ధరఖాస్తు చేసి ఎనిమిది రోజులైన ఎలాంటి స్పందన లేదని మేడ్చల్‌కు చెందిన మహేష్ మంగళవారం మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. 1396/1966 డాక్యుమెంట్‌కు సీసీ కొరకు టీ యాప్ ద్వారా ఈ నెల 13న ఫీజు చెల్లించి మేడ్చల్‌లోని ఎస్ఆర్ఓ కార్యాలయంలో ధాఖలు చేయగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా కాపిని ఇవ్వడం లేదని మహేష్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. కార్యాలయ సిబ్బంది (క్లర్క్) విఘ్నేష్ అనే వ్యక్తి లేని పోని సమాదానం చెబుతూ సీసీ కాపి మాత్రం ఇవ్వడం లేదని, ఈ విషయంపై అతనిపై తగిన చర్య తీసుకోవాలని ఆయన వినతిలో కలెక్టర్‌ను కోరాడు.

ప్రారంభమైన లక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డిప్యూటి కలెక్టర్ అనిత, ప్రజాప్రతినిధులు

కడ్తాల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

పట్టణంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోతనసవాలు మంగళవారం అత్యంత వైభవగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు శ్రీ వెంకటేశ్వర శర్మ పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాల మొదటి రోజులో భాగంగా స్వస్తి పుణ్యాహవాచనము, విశ్వక్సేన పూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణము, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల మొదటి రోజు కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాదాయ భూముల పరిరక్షణ ప్రత్యేక డిప్యూటి కలెక్టర్ అనితా, ఉత్సవ, అభివృద్ధి కమిటి చైర్మన్ వేణుగోపాల్, ఆంజనేయులు, ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డి, గ్రామ పెద్దలు గోపాల్‌రెడ్డి, జయిందర్‌రెడ్డి, యాదయ్యగౌడ్, సాయిరెడ్డి, రఘుపతిరెడ్డి, మోహన్‌రెడ్డి, చేగురి వెంకటేష్, శ్రీధర్, మండల గౌడ సంఘం అధ్యక్షులు మలే మల్లేష్ గౌడ్, శ్రీరాములు, దేవాదాయ శాఖ తహసిల్దార్‌లు హరిత, విజయలక్ష్మి ఈఒ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు చైర్‌పర్సన్ శంకుస్థాపన

అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్